# తులమానం



# Meezaan

Author
Javed Ahmad Ghamidi

Translation
Mushtakh Ahmad Abhilash

# اصول و مبادی

# సూత్రాలు - మూలాలు

# Principles - Sources

**ముందుమాట**

అల్లాహ్ దృష్టిలో ఇస్లాం మాత్రమే ధర్మం. సుమారు నాలుగు దశాబ్దాల అధ్యయనం పరిశోధన ద్వారా ధర్మం గురించి నాకర్థమైన దానిని ఈ గ్రంథంలో ప్రస్తావించాను. ఇందులో ఉన్న ప్రతి మంచి విషయాన్ని దేవుని అనుగ్రహంగా, గురువులైన అమీనుల్ హాసన్ గారి జ్ఞాన యుక్త చింతనను గ్రహించి వినియోగించుకున్న దాని ఫలితంగా గుర్తించండి. ఇందులో ఏదైనా బలహీన విషయం ఉంటే దానిని నా అవగాహనా లోపంగా పరిగణించండి.

## అనువాదకుని మాట

మానవాళిని '**వ్యక్తిగత జీవితం**'లో సౌశీల్యవంతులుగా తీర్చిదిద్ది, '**సామాజిక జీవితం**'లో పరస్పరం సహకార వాతావర్ణం కలిగించాలన్నది ఇస్లాం లక్ష్యం. తద్వారా ఇహ–పరాల సాఫల్యం సాధించటం వారికి సుసాధ్యమౌతుంది.

దానిని సాధించటానికే ఏ జీవిలోనూ లేని మంచి–చెడులను వేరుచేసి చూడగలిగే '**జ్ఞాన జ్యోతి**'ని సృష్టికర్త జన్మతహ అతని '**హృదయ కుహరం**'లోనే పెట్టేశాడు. దానిని ప్రకాశమానంగా ఉంచుకొనే మనిషి మహాత్ముడౌతాడు. స్వార్థం; అహంకారం, మనోవాంఛా ప్రియత్వం అనే చెడు లక్షణాల కాలుష్యంతో ఆ జ్యోతి ప్రకాశం మందగించి, మనిషి రాక్షడౌతాడు.

అలాంటి నేపథ్యంలో పరమ దయామయుడైన అతని సృష్టికర్త ప్రవక్తలను నియమించి; వారితో అతని హృదయంలో అలుముకున్న కాలుష్యాన్ని తొలగించి, '**ఆత్మ ప్రక్షాళన**' (తస్కియె నఫ్స్) చేసేవాడు. సర్వ సృష్టికర్త అయిన ఆ దైవం ఈ లోకాంతం వరకూ ఉండే ఒక జ్యోతిని ఖురాన్ పేరుతో ప్రవక్త ముహమ్మద్ ద్వారా అందించి, ఆ ప్రక్రియను ముగించాడు.

తెలిసీ, తెలియక చేసిన వ్యాఖ్యానల, వివరణల కాలుష్యం కారణంగా దురదృష్టవశాత్తు ఆ జ్యోతి ప్రకాశం మందగించిపోయింది. అంటే నేడు ఒకవైపు మనుషుల '**హృదయ జ్యోతి**' తన ప్రకాశాన్ని కోల్పోయి, ప్రపంచం రణరంగమై ఉంది. మరొకవైపు అయన అందించిన '**ధర్మ జ్యోతి**' ఖురాన్ కూడా తన ప్రకాశాన్ని కోల్పోయి ప్రపంచానికి మార్గం చూపవలసిన ముస్లిములు మార్గంతప్పి, భేదాభిప్రాయాలతో కొట్టుమిట్టాడుతున్నారు.

ఈ నేపథ్యంలో జనాబ్ జావేద్ అహ్మద్ ఘామిదిగారు ఖురాన్–సున్నత్పై అలుముకున్న వ్యాఖ్యానల, వివరణల కాలుష్యం తొలగించే నిమిత్తం '**మీజాన్**' అనగా '**తులమానం**' అనే గ్రంథాన్ని రచించారు. దాని ప్రధాన లక్ష్యాల్లో ఒకటి– ధర్మానికి చేందిన '**వాస్తవ విషయం**' (Actual Content) ఏమిటో తెలపటం. రెండు– దానికి '**మూలాధారాలు**' (Basic Sources) ఏమిటో చూపటం.

# సత్య ధర్మానికి చెందిన ‘విషయం’ ఏమిటి? What is ‘Content’ of Deen? دین کیاہے؟ مواد

ధార్మిక జీవన విధానం (దీనె ఇస్లాం) దైవిక మార్గదర్శకం. ఆయన దాన్ని మనిషి స్వభావంగా స్థిరపరిచాడు.

ఆ తరువాత అవసరమైన దాని సకల వివరాలను ప్రవక్తల నియామకంతో మానవాళికి అందించాడు.

ఆ పరంపరలో అంతిమంగా వచ్చింది ప్రవక్త ముహమ్మద్.

ఇక ఈ భూ మండలంపై ధర్మానికి ఏకైక ‘**మూలం**’ (Source) ఆయన మాత్రమే.

కనుక ఈ లోకంతం వరకు ఆదం సంతానానికి వారి సృష్టికర్త మార్గదర్శకం ఆయన ద్వారా మాత్రమే ప్రాప్తం కాగలదు.

ఇక తన ‘**మాట**’–‘**చేత**’–‘**ప్రబోధం**’–‘**ఆమోదం**’తో ఆయన దేనిని ధర్మం అని స్థిరపరిచారో అదే ఎల్లప్పటికీ సత్యధర్మంగా నిర్ధారితమౌతుంది.

## -62:2

| | |
|---|---|
| هُوَ الَّذِي بَعَثَ | ఆయనే నియమించాడు |
| فِي الْأُمِّيِّينَ رَسُولًا | నిరక్షరాస్యులైన జనులలో ఒక ప్రవక్తను. |
| مِّنْهُمْ | స్వయంగా వారిలో నుంచే. |
| 1)يَتْلُو عَلَيْهِمْ آيَاتِهِ | 1. అతడు వారికి దేవుని ప్రబోధనలను వినిపిస్తున్నాడు, |
| 2)وَيُزَكِّيهِمْ | 2. వారిని ఆత్మ ప్రక్షాళన చేస్తాడు, |
| 3)وَيُعَلِّمُهُمُ الْكِتَابَ | 3. వారికి శాసనాలను, |
| 4)وَالْحِكْمَةَ | 4. వివేకాన్ని బోధిస్తున్నాడు. |
| وَإِن كَانُوا مِن قَبْلُ | అంతకుముందు వారు |
| لَفِي ضَلَالٍ مُّبِينٍ ﴿٢﴾ | స్పష్టమైన మార్గవిహీనతకు లోనై ఉండేవారు. |

ఈ **శాసనం** మరియు **వివేచనే** సత్య ధర్మం. దీనినే ఇస్లాం అని పేర్కొంటారు. దీని '**మూలము**' (Source)ను మేము ఈ విధంగా వివరిస్తున్నాము:

అది పవక్త ముహమ్మద్ నుండి ఆయన సహచరుల ఏకాభిప్రాయం, మాటల, చేతలతో పరంపరగా బదిలీ అవుతూ...

1. **ఖురాన్**
2. **సున్నత్**

రూపంలో మా వరకూ వచ్చింది.

# మా ఉద్దేశ్యంలో ఖురాన్

అంతిమ ప్రవక్త ముహమ్మద్పై అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథం ఖురాన్ అన్న వాస్తవికత ప్రతి ముస్లిముకూ ఎరుకే.

అవతరణ నాటి నుండి నేటి వరకు ప్రవక్త సహచరుల స్పష్టమైన ఏకాభిప్రాయంతో అందుబాటులో ఉన్న గ్రంథమే ఈ ఖురాన్ అన్నది యావత్ ముస్లిముల సార్వత్రిక నమ్మకం.

ఇంకా అది ప్రవక్త ముహమ్మద్పై అవతరించింది.

దానిని ఆయన సహచరులు తమ ఏకాభిప్రాయంతో శబ్ద రూపంలో పరంపరాగతంగా పూర్తి భద్రతతో, లేశ మాత్రమైన మార్పు లేకుండా అందించారన్నది ముస్లిములు ఏకగ్రీవంగా నమ్ముతారు. ఖురాన్ పట్ల ఇదే మా ఉద్దేశ్యం!

# మా ఉద్దేశ్యంలో సున్నత్

మా ఉద్దేశ్యంలో సున్నత్ అనగా **'ఇబ్రాహీమ ధర్మానికి చెందిన సంప్రదాయం'**.

దానినే ప్రవక్త ముహమ్మద్ పునరుద్ధరణ; సంస్కరణల తరువాత కొన్ని అదనపు విషయాలను చేర్చి, దైవ ధర్మం (దీనె ఇస్లాం)గా తన సహచరుల్లో ప్రవేశ పెట్టారు.

ఖురాన్లో ఇబ్రాహీం సంప్రదాయాన్ని అనుసరించండి అనే ఆజ్ఞ ఉంది.

**-16:123**

ثُمَّ أَوْحَيْنَا إِلَيْكَ — پھر ہم نے تمہاری طرف یہ وحی بھیجی
أَنِ اتَّبِعْ مِلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا — کہ یکسو ہو کر ابراہیمؑ کے طریقے پر چلو
وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿١٢٣﴾ — اور وہ مشرکوں میں سے نہ تھا

ప్రవక్త ముహమ్మద్ ద్వారా మనకి లభించిన ఇబ్రాహీం ధర్మానికి చెందిన '**విషయం**' (Content):

## I. عبادات ఆరాధనలు

1. అస్-సలాహ్ అనగా నమాజ్,
2. అజ్-జకాహ్ విధి దానము,
3. అస్-సౌం, ఎతెకాఫ్, ఉపవాసం, మౌన వ్రతం
4. అల్-హజ్జ్,
5. ఖుర్బాని, అయ్యామె తష్రీఖ్లో దేవుని స్తుతి.

## II. معاشرت సామాజికం

1. నికాహ్, తలాఖ్ వాటికి సంబంధించిన విషయాలు.
2. నెలసరి అపరిశుద్ధావస్థలో దాంపత్య సంబంధానికి దూరంగా ఉండటం.

## III. خور و نوش ఆహార – పానియాలు

1. పంది మాంసం,
2. రక్తం,
3. మృత పశుల మాంసం,
4. దైవేతరుల పేరిట వధించిన పశువు మాంసం,
5. దేవుని పేరుతో పశువులను వధించుట.

## IV. باب آداب و رسوم ఆచార - సంప్రదాయాలు

1. దేవుని పేరుతో కుడి చేతితో తినుట, తాగుట,
2. కలసినప్పుడు సలాం, ప్రతిసలాం,
3. తుమ్మిన్నప్పుడు, అల్ -హందులిల్లాహ్, సమాధానంగా యర్హమకల్లాహ్,
4. మీసాలు తగ్గించటం,
5. నాభి క్రిద వెంట్రుకలను తొలగించుట,
6. చంకల్లో వెంట్రుకలను తీసివేయుట,
7. పెరిగిన గోళ్లను కత్తిరించుట,
8. మగ పిల్లల ఒడుగు చేయించుట,
9. ముక్కు, నోరు, పన్నుల శుద్ధి,
10. మూత్ర శుద్ధి,
11. మైలు స్నానం,
12. సంభోగానంతరం తలంటి స్నానం,
13. శవ స్నానం,
14. శవ సంస్కారాలు,
15. ఖననం,
16. ఈదుల్ ఫితర్,
17. ఈదుజ్జుహా.

ఇదే సున్నత్. దీని విషయంలో కచ్చితమైన ఆధారం– '**ఖురాను**'లో మరియు ఈ '**సున్నత్**'లో ఏవిధమైన వ్యత్యాసమూ లేదు.

ఖురాన్ ఏవిధంగా ప్రవక్త సహచరుల '**శబ్ద పరంపర**' (ఖౌలీ తవాతుర్)తో లభించిందో, ఇది కూడా అదే విధంగా '**సార్వత్రిక ఏకాభిప్రాయం**' (ఇజ్మా)తో '**ఆచరణాత్మక పరంపర**' (అమలీ తవాతుర్)తో లభించింది.

ఇంకా ప్రతి కాలంలోనూ ముస్లిముల '**సార్వత్రిక ఏకాభిప్రాయం**' (ఇజ్మా)తో నిరూపణ అవుతూ వస్తుంది.

కనుక దీని విషయంలో ఏవిధమైన చర్చకి, ఘర్షణకి ఇక ఎలాంటి అవకాశమూ లేదు.

సంశయ రహితమైన ధర్మం ఈ రెండు రూపాల్లోనే ఉంది. ఇవి తప్ప ఏదీ ధర్మం కాదు, మరి దేనిని ధర్మం అని నిర్ధారించనూ లేము.

ప్రవక్త ముహమ్మద్ '**మాట**'–'**చేత**'–'**ప్రబోధం**' మరియు '**అనుమతించిన**'వి '**ఒకే ఉల్లేఖుని**' (అఖ్బారె ఆహాద్)తో అందిన దానినే సాధారణంగా '**హదీసు**' అని పేర్కొంటాం. దాని విషయంలో తిరస్కరించలేని వాస్తవం ఏమిటంటే, దాని '**ప్రచారం**', '**భద్రత**' విషయంలో ప్రవక్త ఎన్నడూ ఎలాంటి ఆసక్తి చూపలేదు. అయితే దానిని తరువాత తరాలకి అందించాల లేదా అన్నది దానిని చూచే, వినే వారి ఆసక్తిపై వదలివేశారు. ఎందుకంటే దాని వలన ధర్మంలో '**విశ్వాసాని**'కి లేక '**ఆచరణ**'కి అదనపు అవసరం ఏమీ ఉండదు కనుక.

వాటిలో వచ్చే ధర్మానికి సంబంధించిన విషయాలు వాస్తవానికి ఖురాన్–సున్నత్లలో పరివేష్టితమై ఉన్నాయి. ఇదే ధర్మానికి సంబంధించిన '**అవగాహన**', '**వివరణ**' ప్రవక్త '**ఉత్తమ ఆచరణా విధానాని**'కి చెందిన ప్రబోధనలు వాటిలో ఉంటాయి. ఈ విషయంలో హదీసు పరిధి ఇదే. కనుక ధర్మం పరంగా దీనికి బయట ఉన్నదేదీ హదీసు కాబోదు, అలాంటి దానిని హదీసుగా స్వీకరించటమూ జరగదు.

ఒకవేళ దీని పరిధిలో ఉన్న విషయం ఎవని ముందైనా వస్తే, అది అతనికి సరైనదే అనిపిస్తే, దాని అనుసరణ అతనికి తప్పనిసరి అయిపోతుంది. ప్రవక్త ముహమ్మద్ '**మాట**'–'**చేత**'–'**ప్రబోధం**' మరియు '**అనుమతించిన**'దిగా దానిని అంగీకరించాలి. ఇక దానిని ఉల్లంఘించటం అతనికి ధర్మ సమ్మతం కాబోదు. అంతేకాదు, ఆయన చేసిన ఏదైనా అదేశం లేక తీర్మానం అందులో ప్రబోధించి ఉంటే దాని ముందు తల వంచాల్సిందే.

ఖురాన్, సున్నత్, హదీస్ ఇవి మూడూ యోచన చేయవలసిన అంశాలు. వీటి విషయంలో సరైన దృక్కోణంలో ఉండటానికి ఏ విషయాలైతే మావద్ద ఉన్నయో అవి ప్రతి యోచనాపరునివద్ద తప్పనిసరిగా ఉండాలి. వాటిని ఒక క్రమపద్ధతిలో మేము ఇక్కడ పేర్కొంటున్నాం.

**గమనిక**: ఈ గ్రంధానికి సంబంధించిన ప్రాథమిక, ప్రముఖ విషయాలను క్లుప్తంగా తెలుగులో అనువదించి పెట్టటానికి ప్రయత్నిస్తాం. ఇన్షా అల్లాహ్. పాఠకుల్లో ఎవరైనా ఘామిదీగారి భావజాలాన్ని రచన, వీడియో పూర్వకంగా తెలుగులో వివరించినట్లైతే దానినీ ఈ గ్రూపులో పెట్టవచ్చు.